క్లుప్తంగా

ఫీజుల దోపిడీని అరికట్టాలి

మరిపెడ: ప్రైవేట్ పాఠశాలలపై చర్య తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పూల్‌చంద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్‌కేశవ, ప్రణయ్, సందీప్, సతీష్‌కుమార్, పృథ్వీ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

చిన్నగూడూరు: పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించాలని డీడబ్ల్యూఓ వరలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం తయారీని పరిశీలించారు. ఎస్సెస్సీలో మంచి మార్కులు సాధించాలన్నారు. వర్షాకాలం కావడంతో స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామారావు, హెచ్ఎం రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సస్పెండ్ చేయాలి

మహబూబాబాద్: నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న డీఈఓ రామారావును సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పి.మధు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిని క్లర్క్‌గా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో సూర్య ప్రకాష్, జ్యోతి, సింహాద్రి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

కేసముద్రం: పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై మురళీధర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సంగెం యాకన్న కుమారుడు రామకృష్ణ(21) ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. ఈక్రమంలో గత కొద్దిరోజులుగా మానసికంగా బాధపడుతున్న రామకృష్ణ ఈనెల 17న పురుగుల మందు తాగి వాట్సాప్ స్టేటస్‌లో పెట్టడంతో, కుటుంబ సభ్యులు చూశారు. వెంటనే వెతకగా వారి పంటభూమిలో కనిపించాడు. దీంతో 108లో మానుకోట జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతిచెందాడు. ఈమేరకు సోమవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

పిల్లికూనతో కొండెంగ



కేసముద్రం: కొండెంగ ఒంటరిగా ఉన్న పిల్లికూనను పట్టుకుని తన వెంటే తల్లిలా తిప్పుకుంటుకున్న ఆసక్తికర సంఘటన సోమవారం మండలంలోని కల్వల గ్రామంలో చోటుచేసుకుంది. ఈ దృశ్యాన్ని స్థానికులు ఆసక్తికరంగా తిలకించడమే కాకుండా, వారి ఫోన్‌లలో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది.

జాతీయ 'పై' డే వేడుకలు



కేసముద్రం: మండలంలోని కల్వల జెడ్పీహైస్కూల్‌లో జాతీయ పై డే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈమేరకు పై ఆకృతిలో విద్యార్థులు కూర్చుని ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బండారు నరేందర్ మాట్లాడారు. కాగా పాఠశాలలో నిర్వహించిన శిక్షా సప్తాహ కార్యక్రమాన్ని ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ సందర్శించారు.

గడ్డి తొలగింపు

గూడూరు: మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం ఎంపీడీఓ ఆదేశం మేరకు బ్రాహ్మణపల్లి జీపీ కార్యదర్శి రమేష్ డోజర్‌తో పచ్చిగడ్డిని తొలగించారు. జీసీడీఓ తనిఖీతో పాఠశాల ఆవరణలో గడ్డి తొలగిపోయిందని బాలికలు సంతోషపడుతూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

కృత్యాధార బోధన సులభతరం



కురవి: విద్యార్థులకు కృత్యాధార బోధన చేయడం ద్వారా సులభంగా అర్థం అవుతుందని సూదనపల్లి యూపీఎస్ హెచ్ఎం ధరావత్ వెంకన్న అన్నారు. సోమవారం పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షా సప్తహ కార్యక్రమంలో భాగంగా టీఎల్ఎం మేళా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్‌కుమార్, ఎండి అంజద్ పాషా, బాలరాజు, సరోజ, శుభ, సారంగం, ప్రగతి పాల్గొన్నారు.

జిల్లాకు 'దాశరథి' పేరు పెట్టాలి



నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న నాయకులు



మరిపెడ: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ బాలికల పాఠశాలలో..



కేసముద్రం: శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో నివాళులర్పిస్తున్న విద్యార్థులు



గూడూరు: అయోధ్యపురం జెడ్పీహెచ్ఎస్‌లో..

తెలంగాణ ప్రజల విముక్తి కోసం శక్తివంతమైన రచనల ద్వారా తన జీవితాన్ని ధారపోసిన దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ ఔన్నత్యాన్ని చాటిన గొప్పవ్యక్తి దాశరథి అని కొనియాడారు. మహబూబాబాద్ జిల్లాకు దాశరథి పేరు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్

బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయం

గార్ల/బయ్యారం: రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని పుల్లూరు, పోచారం, పినిరెడ్డిగూడెం, ముల్కనూరు పంచాయతీల్లోని చెరువుల కింద పంట కాల్వలకు సీడీపీ నిధులతో పూడికతీత పనులను ప్రారంభించారు. గార్లలో సీహెచ్‌సీలో వైద్యులను నియమించాలని సీపీఎం, ఐద్వా నాయకులు ఎమ్మెల్యేకు విన్నవించారు. వైద్యుల భర్తీపై రాష్ట్ర వైద్యశాఖ మంత్రిని కలిసి డాక్టర్ పోస్టులను భర్తీ చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

ఎంపీపీ బట్టు నాగరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు జాటోత్ ఝాన్సీలక్ష్మి, పార్టీ జిల్లా నాయకుడు గుండా వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, ఎస్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్, గంగావత్ రాంసింగ్ పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

దంతాలపల్లి: వసతి గృహంలో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని డిప్యూటీ డీఎంఎచ్ఓ మురళీధర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆస్పత్రిని పరిశీలించారు. హెచ్ఎం వీరసింగ్, వార్డెన్ ఠాగూర్, వైద్యాధికారి చైతన్య పాల్గొన్నారు.

మెనూ అమలు తప్పనిసరి

పెద్దవంగర: మండలంలోని చిన్నవంగర కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను డీసీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ వేణుమాధవ్‌లు సోమవారం సందర్శించారు. మెనూ ప్రకారం విద్యార్థుకు భోజనం పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సైగా బాధ్యతలు



పెద్దవంగర: పెద్దవంగర పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా జీ. ఉపేందర్ సోమవారం బాధ్యలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు చేపట్టిన మహేష్ ఖమ్మం జిల్లాకు బదిలీపై వెళ్లారు. బయ్యారంలో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తు పెద్దవంగరకు వచ్చారు.

హోంగార్డులను క్రమబద్ధీకరించాలి



వినతిపత్రం ఇస్తున్న హోంగార్డులు

మహబూబాబాద్ రూరల్: రాష్ట్రంలోని హోంగార్డులను క్రమబద్ధీకరించే విధంగా చర్య తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ తేజావత్ రాంచంద్రు నాయక్‌కు జిల్లా హోంగార్డుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు జన్ను జంపయ్య మాట్లాడారు. దశాబ్దాల కాలం నుంచి పోలీస్ శాఖలో హోంగార్డులుగా వెట్టిచాకిరి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలకులు అనేక హామీలు ఇచ్చి మాటతప్పారన్నారు. సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి హోంగార్డులను క్రమబద్ధీకరించేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో హోంగార్డులు శంకరయ్య, ఎల్లగౌడ్, మధు, శంకరాచారి పాల్గొన్నారు.

'ఆశ'లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

మహబూబాబాద్: సమ్మె కాలంలో హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఆశవర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.మాధవి డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశలు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాధవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆశలకు ప్రకటించిన అంశాలను వెంటనే అమలు చేయాలన్నారు. ఆశలకు మళ్లీ పరీక్షలు పెట్టె విధానాన్ని విరమించుకోవాలన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ.. ఈనెల 24 నుంచి జరిగే బడ్జెట్ సమావేశాలలో ఆశలకు ఫిక్స్‌డ్ వేతనం రూ18వేలు ఇవ్వాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమం



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశాకార్యకర్తలు

చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల రాజు, మల్లయ్య, వీరన్న, రాజమౌళి, నాగన్న, ఉపేంద్ర, ఆసియా, సుజిత, కాశేశ్వరి, రమణ, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలని నిరసన



మరిపెడ రూరల్: అబ్బాయిపాలెంలో బురదగుంత వద్ద నిరసన తెలుపుతున్న కాలనీ వాసులు



నెహ్రూసెంటర్: గుంత వద్ద నిరసన తెలుపుతున్న కేవీపీఎస్ నాయకులు

మరిపెడ రూరల్: ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలోని బురదమయంగా మారిన అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ (ఎం) మండల నాయకులు నందిపాటి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా అబ్బాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలోని బురద రోడ్లను సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు మాధవి, ఉప్పలయ్య, కామీడ్ల వెంకన్న, ఎర్ర వెంకన్న ఉన్నారు.

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్ నుంచి పత్తిపాక వరకు చేపట్టి మధ్యలో వదిలేసిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి డిమాండ్ చేశారు. అసంపూర్తి రోడ్డు పనులను నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో రోడ్డుపై సోమవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మందుల మహేందర్, అలువాల ఆనంద్, పులిపాక నాగరాజు, వెంకన్న, లాలయ్య, ఎర్ర శ్రీను, రాము, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

తొర్రూరు రూరల్: మండలంలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న హెచ్ఎం స్వాతి, కర్కాల పాఠశాల ఉపాధ్యాయుడు రాజేశ్వర్‌ను మాజీ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు పులి ముత్తిలింగం, శిరీష, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ మాధవి, ఉపాధ్యాయులు కిరణ్, హారిక, లింగన్నగౌడ్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న వేమిశెట్టి లక్ష్మీ పదవి విరమణ సందర్భంగా సోమవారం ఆమెను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం గుగులోతు లక్ష్మీ, మండల నోడల్ ఆఫీసర్ శీలం వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ హెచ్ఎం రమేష్ బాబు, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం, యూటీఎఫ్ రాష్ట్ర సెక్రెటరీ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దవంగర: విద్యార్థులకు మార్గ నిర్దేశకులుగా ఉండాలని కాంప్లెక్స్ హెచ్ఎం ఎర్రోజు విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని రెడ్డికుంట తండాలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు చేపట్టిన బుచ్చయ్య ఇటీవల బదిలీ కాగా సోమవారం ఆయన్ను సన్మానించారు. బుచ్చయ్య విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు.

రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే..

● ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్

కేసముద్రం: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీస్‌లో 31 మందికి కల్యాణలక్ష్మీ చెక్కులను, కేసముద్రం పీఏసీఎస్‌లో 10 మందికి కొత్తగా పంట రుణాల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం రైతువేదిక భవనంలో నిర్వహించిన సాధికారత మండల సమాఖ్య 19వ వార్షిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం రైతుల పంట రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. డ్వాక్రా గ్రూపు మహిళలు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌లో చనిపోతే రూ.10లక్షల ఇన్సూరెన్స్ అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గ్రూపు మహిళలు పాలాభిషేకం చేశారు. అనంతరం ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి, శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణానికి తన సొంత నిధుల నుంచి రూ.7లక్షలను మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. కార్యక్రమంలో కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, కేసముద్రం సొసైటీ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, ధన్నసరి సొసైటీ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, డీసీసీబీ మేనేజర్ సింధూ, డీఆర్‌డీఏ ఏపీడీ జయశ్రీ, డీపీఎం శ్రీనివాస్, రాజు, ఆర్ఎం మధుసూదన్, ఏపీఎం రాజేర్, సీఈఓ వెంకటాచలం పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

పరిసరాల శుభ్రతపై దృష్టి సారించాలి



గార్ల: మాట్లాడుతున్న రాజ్‌కుమార్ జాదవ్

గార్ల: మండలంలో సీజనల్ వ్యాధులను అరికట్టడంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆదేశించినట్లు ముల్కనూరు పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్‌కుమార్ జాదవ్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని విభాగాల ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో డీఈఓ రామారావు, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ రజిని, సీహెచ్ఓ సక్కుబాయి, ఏపీఎం నరేంద్రకుమార్, సూపర్‌వైజర్ సంపూర్ణ, హెచ్ఎంలు శివ, రామచంద్రు, హీరాలాల్, వీరునాయక్, కార్యదర్శులు కిషన్, సరస్వతి, ఏఎన్ఎం పాల్గొన్నారు.

నెల్లికుదురు: వర్షాకాలం సీజన్‌లో వచ్చే అంటు వ్యాధులపై ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ బాలరాజు, పీఓ నాగేశ్వర రావు, మెడికల్ ఆఫీసర్ ప్రియాంక పాల్గొన్నారు.

పెద్దవంగర: ప్రతి ఒక్కరికి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఎంపీడీఓ వేణుమాధవ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆరోగ్య సిబ్బంది, జీపీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం రమణాచారి, పల్లె దవాఖాన వైద్యులు రాజ్‌కుమార్, మహిపాల్, సబితరాణి, అనిల్, హెల్త్ సూపర్ వైజర్ అనంత లక్ష్మీ, ఏఎన్ఎంలు బూబా, హరిత, ఆశలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

దోర్నకల్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ సాధ్విజ కోరారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సీజనల్ వ్యాధులపై నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ సమావేశంలో డాక్టర్ సాధ్విజ మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీఓ శ్రీనివాసనాయక్, ఎంపీఓ మున్వర్ బేగ్, మున్సిపల్ మేనేజర్ ఉదయ్, సీడీపీఓ ఎల్లమ్మ పాల్గొన్నారు.

వ్యాధులపై నిఘా పెట్టాలి

దంతాలపల్లి: వ్యాధులపై ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సమయంలో ప్రజలకు వచ్చే డెంగీ, మలేరియా వంటి వ్యాధులపై ఆస్పత్రి వర్గాలు నిఘా పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వివేక్‌రామ్, వైద్యాధికారి చైతన్య, ఎంపీఓ అప్సర్‌పాషా, కార్యదర్శులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నూతన చట్టాలపై అవగాహన

బయ్యారం: నూతనంగా అమలులోకి వచ్చిన పలు చట్టాలపై మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం బయ్యారంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పోక్సో చట్టం, మానవ అక్రమ రవాణాపై మహిళా జెండర్ స్పెషలిస్ట్ అరుణ వివరించారు. కార్యక్రమంలో షీటీం ఏఎస్సై ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

గూడూరు: హైదరాబాద్ ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్‌లో ఈనెల 26, 27, 28 తేదీల్లో జరుగు ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు చెన్నబోయిన లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి

బయ్యారం: కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సిద్దు, చింటు, వినేష్, శ్రీదేవి, హనుమంతు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

నెల్లికుదురు: మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లను సోమవారం అసిస్టెంట్ సీడీపీఓ ఇందిర సూపర్‌వైజర్లు మల్లీశ్వరి, నాగమణిలతో కలిసి తనిఖీ చేశారు.

పోరాట యోధుడు చంద్రశేఖర్

నెహ్రూసెంటర్: ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించిన ప్రజాయోధుడు రాయల చంద్రశేఖర్ అని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చంద్రశేఖర్ సంతాప సభల సందర్భంగా సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో నాయకులు రవి, వీరన్న, సూర్యం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా సురేష్‌నాయక్

నెల్లికుదురు: బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడిగా మండలంలోని పెద్దతండాకు చెందిన బాదావత్ సురేష్ నాయక్‌ను నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు భానుప్రసాద్ సోమవారం తెలిపారు.

పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలో సీజనల్ వ్యాధుల నేపథ్యంలో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి అధికారులను వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, నాగార్జున, వికాస్ పాల్గొన్నారు.

చెరువు కట్టకు బుంగ



దోర్నకల్: మండలంలోని గొల్లచర్ల గ్రామ శివారు చింతలకుంట చెరువు కట్టకు బుంగ ఏర్పడింది. నాలుగు రోజులుగా వర్షాలు పడుతుండంతో చెరువు వుకట్టకు బుంగ పడటంపై రైతులు ఆందోళన వ్యక్త చేశారు. సోమవారం రైతులు బుంగను పరిశీలించి బుంగను పూడ్చివేయాలని అధికారులను డిమాండ్ చేశారు.

వైద్యశిబిరం

గార్ల: మండలంలో విషజ్వరాలను అరికట్టేందుకు గ్రామాల్లో ముల్కనూరు పీహెచ్‌సీ వైద్యసిబ్బంది సోమవారం వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. శిబిరంలో సీహెచ్ఓ సక్కుబాయి, హెచ్ఈఓ శ్రీహరి, హెచ్ఎస్‌లు ఇస్మాయిల్, రాధాకృష్ణ, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

తొర్రూరు రూరల్: అకాల వర్షాలతో ఇళ్లు కూలిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఎప్పుడు అండగా ఉంటాయని రెడ్ క్రాస్ సొసైటీ సీనియర్ నాయకులు డాక్టర్ రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అరిపిరాల, సూర్యతండాల్లో ఇళ్లు కూలిన బాధితులకు టార్పాలిన్, దోమతెరలు, నిత్యావసర సరుకులు, నగదు అందించారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు తమ్మెర విశేశ్వర్‌రావు, రేగూరి వెంకన్న, నవీన్, శంకర్, నారాయణ,

టై, బెల్టుల పంపిణీ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని వేమునూరు ప్రాథమికోన్నత పాఠశాలలో రాఘవేంద్ర హోమ్ నీడ్స్ యజమాని సోమ అనిల్ వారి తండ్రి సోమ రవీందర్ జ్ఞాపకార్థం విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చీకటి ఉపేందర్, ఉపాధ్యాయులు రమేష్ కుమార్, వెంకటేశ్వర్లు, స్వామినాథ్ బాబు పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత



తొర్రూరు రూరల్: నేషనల్ హైవే రోడ్డుపై తరుచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకే మరమ్మతు పనులను చేపట్టినట్లు తొర్రూరు సీఐ సంజీవ, ఎస్సై జగదీష్ అన్నారు. సోమవారం ఖమ్మ-వరంగల్ నేషనల్ హైవేపై నాంచారీమడూరు నుంచి మాటేడు గ్రామ శివారు వరకు ఉన్న గుంతలను పూడ్చారు.

సెల్‌ఫోన్ అప్పగింత

కురవి: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి గంట వ్యవధిలో అప్పగించిన సంఘటన కురవి మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. కురవి ఎస్సై బైరు గోపి తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్‌కు చెందిన ఇమ్రాన్ అనే సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు కురవి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వెంటనే పోలీసులు లొకేషన్ పెట్టి తట్టుపల్లి గ్రామంలో సెల్‌ఫోన్ కనుగొన్నారు. బాధితుడికి సెల్‌ఫోన్ అప్పగించినట్లు ఎస్సై గోపి తెలిపారు.

ఆర్థికంగా బలపడాలి

నెల్లికుదురు: ప్రతీ ఒక్కరు ఖర్చులు తగ్గించుకొని పొదుపు చేసుకుంటూ ఆర్థికంగా బలపడాలని ప్రగతి సేవాసమితి సెక్రటరీ జి.జాను అన్నారు. మండల కేంద్రంలోని ప్రగతి సేవాసమితి కార్యాలయంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరభ్యాసం

కురవి: మండలంలోని తట్టుపల్లి గ్రామంలో అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం అంగన్‌వాడీ-1, 2వ కేంద్రాల్లో అక్షరభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ షఫీ, ఏఎన్ఎం ఉమ, రాజకుమారి, నారాయణ, జాన్ షరీఫ్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

దోర్నకల్: మండలలోని కొత్తదుబ్బతండా అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులకు అక్షరభ్యాసం నిర్వహించారు. అరుణ, జయమ్మ పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

కురవి: ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల హెచ్ఎం డీసీఎస్ శర్మ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా సోమవారం పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓ పద్మ, ఉపాధ్యాయులు వెంకన్న, భద్రు, రవి, మంగీలాల్, ధర్మ, కరంచంద్ పాల్గొన్నారు.